ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 27.02.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

2. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మార్చి 3న చేపట్టనున్నారు.

3. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ( SLBC) టన్నెల్‌లో అత్యంత క్లిష్ట పరిస్థితుల మధ్య రెస్క్యూ ఆపరేషన్స్ ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

4. తెలంగాణలో మార్చి 2 వరకు ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల నుంచి 40 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది.

**CM - HCL**

హైదరాబాద్ మాదాపూర్ లో HCL టెక్ కొత్త క్యాంపస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఉదయం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐటీ పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని అన్నారు.

ఉద్యోగాల కల్పనలో నెంబర్ వన్ గా నిలిచామన్నారు.  రాష్ట్రాన్ని డేటా సెంటర్లు , గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్ , బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను రాబట్టడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తున్నామన్నారు. ఇప్పటికే  ఒప్పందాలు కుదుర్చుకున్న బహుళజాతి సంస్థలకు సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు.

**సౌండ్ బైట్ ... రేవంత్ రెడ్డి**

(SHANKAR)

MLC POLLING

రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. ఉమ్మడి మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంతోపాటు , మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం , ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల టీచర్ నియోజక వర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.

SHANKAR

KARIMNAGA - MLC POLLING

మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాదు- కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసన మండలి స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఉదయం 8 గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు ముగుస్తుంది. ఉమ్మడి నాలుగు జిల్లాలకు కలిపి 773 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసారు. మా ప్రతినిధి అందిస్తున్న మరిన్ని వివరాలు...

బైట్... సంపత్

పిటిసి, కరీంనగర్

NLG - MLC POLLING

వరంగల్, ఖమ్మం,నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగుతుంది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 12 గంటల వరకు 38 శాతం పోలింగ్ నమోదైంది. దీనిపై మా ప్రతినిధి రామకృష్ణ అందిస్తున్న మరిన్ని వివరాలు....

బైట్...... ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పై నల్లగొండ పిటిసి వాయిస్ కాస్ట్...

పిటిసి, నల్గొండ

SLBC - NAGARKURNOOL

శ్రీశైలం ఎడమగట్టు కాలువ ( SLBC) టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతుంది. రెస్క్యూ బృందం జీరో పాయింట్ దగ్గరకు చేరుకుంది. జియాలజీ నిపుణుల సూచనలతో టన్నెల్ డీ వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడానికి 11 రెస్క్యూ టీమ్‌లు , 57 మంది రెస్క్యూ సభ్యులు నిరంతరం పనిచేస్తున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులను 24 గంటల్లో రక్షించాలనే లక్ష్యంతో అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. గత శనివారం ఉదయం ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు మొదలైనప్పటికీ , అత్యంత క్లష్ట పరిస్థితుల మధ్య ఇప్పటివరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతునే ఉంది.

(PTC)

HARISH RAO

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ( SLBC) సొరంగం ప్రమాద తదనంతర సహాయక చర్యల్లో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే , మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ఈరోజు ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నప్పటికీ సహాయక చర్యలు అసలు ప్రారంభమే కా కాలేదన్నారు. సహాయక చర్యల ఏజెన్సీ ప్రతినిధుల మధ్య సమన్వయం కొరవడిందన్నారు. SLBC ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 3 , 900 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో 3, 300 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు.

(SHANKAR)

**KISHAN REDDY:**

గనుల రంగంలో విప్లవాత్మక మార్పులు ప్రవేశపెట్టి, ఖనిజ అన్వేషణ, తవ్వకాలలో ఆధునాతన పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టినట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ ఏడాది 448 ఎక్స్ ప్లోరేషన్ ప్రాజెక్టులను చేపట్టినట్లు, వీటిలో 195 క్రిటికల్ మినరల్స్ కు సంబంధించిన ప్రాజెక్టులను చేపట్టినట్లు చెప్పారు. మినరల్, ఎక్స్ ప్లోరేషన్ కార్పోరేషన్ కార్యకలాపాలు ఈ ఏడాది 34 శాతం పెరిగాయని పేర్కొన్నారు. ఖనిజ అన్వేషణ, తవ్వకాలలో ప్రవేట్ రంగానికి తగిన భాగస్వామ్యం కల్పించినట్లు వెల్లడించారు.

**MSL**

PM TWEET

ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో 45 రోజుల పాటు జరిగిన మహా కుంభమేళా నిన్నటితో ముగిసింది. ఈ క్రమంలో దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్వీట్ చేశారు. మహా కుంభ్ ముగిసింది - ఐక్యతతో కూడిన గొప్ప ఆచారం ముగిసింది అని అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రయాగ్ రాజ్ లో జరిగిన ఈ మహా కుంభ్ లో 1.4 బిలియన్ల మంది విశ్వాసం

ఏకమైందని అన్నారు.    గత     45 రోజులుగా దేశ నలుమూలల నుంచి          కోట్ల మంది తరలిరావడాన్ని తాను  చూస్తునే ఉన్నానని పేర్కొన్నారు.

(PIB)

**MULUGU - BETI BACHAO BETI PADHAO**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమం ములుగు జిల్లాలో ఆశించిన సత్ఫలితాలను అందిస్తోంది. జిల్లాలో అమలవుతున్న భేటి బచావో-భేటి పడావో కార్యక్రమం తీరును జిల్లా అభివృద్ధి అధికారి శిరీష     ,మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ రమాదేవి, లబ్ధిదారు కుందారపు శివాని ఆకాశవాణి తో తెలిపారు.

బైట్...శిరీష

(PTC)

WHEATHER

తెలంగాణలో మార్చి   2  వరకు ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు   37  డిగ్రీల నుంచి   40  డిగ్రీలకు  చేరుకునే అవకాశం ఉందని  పేర్కొంది. హైదరాబాద్ లో   34 నుంచి 37 డిగ్రీల మధ్య ఎండల తీవ్రత ఉండవచ్చని వెల్లడించింది.  దీంతో ప్రజలు వడదెబ్బకు    గురి కాకుండా    తగిన జాగ్రత్తలు తీసుకోవాలని  , ఎండల్లో బయటకు వెళ్లొద్దని  సూచించింది.

(DESK)

JAGITYALA POLLING

ఎమ్మెల్సీ ఎన్నికల్లో   ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్

సత్యప్రసాద్ దంపతులు  తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జగిత్యాల జిల్లా వ్యాప్తంగా  51 పోలింగ్ కేంద్రాల్లో  పట్టభద్రులు , 20 కేంద్రాల్లో  ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ స్వేచ్ఛగా జరగడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

(పిటిసీ)

NLG - JAGADEESHWAR REDDY

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లుగా సొరంగం పనులు ముందుకు కదలక పోవడానికి నీటి ఊటనే కారణమని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అన్నారు. నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..... నీటి ఊటను ఎదుర్కోవడానికి గత ప్రభుత్వ హయాంలో  చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయన్నారు. నీటిని బయటికి పంపించేందుకు ఉపయోగించే టెక్నాలజీ సరైంది కాదని ఆనాడే చెప్పామన్నారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

(PTC)